తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
కరీంనగర్ - నిజామాబాద్
రాజన్న సిరిసిల్ల | కామారెడ్డి
పెద్దపల్లి | జగిత్యాల
సోమవారం
17 ఆగష్టు 2026
పేజీలు : 8
Follow :

# విధుల నిర్లక్ష్యంపై అంగన్వాడీ టీచర్ సస్పెన్షన్

## కలెక్టర్ కోయ శ్రీహర్ష

**○ అంగన్వాడీ సేవల అమలులో నిర్లక్ష్యంపై శాఖాపరమైన చర్యలు**

**○ సూపర్వైజర్ నివేదిక ఆధారంగా చర్యలు**



పెద్దపల్లి,ఆగస్టు 16(జనంసాక్షి) : ఓదెల-11 అంగన్వాడీ కేంద్రంలో అంగన్వాడీ టీచర్గా పనిచేస్తున్న జె. ప్రమీలను విధుల నిర్వహణలో నిర్లక్ష్యం, అంగన్వాడీ కేంద్రం నిర్వహణలో లోపాలు, ప్రభుత్వ సేవల అమలులో నిర్లక్ష్యం తదితర ఆరోపణల నేపథ్యంలో సస్పెండ్ చేసినట్లు లిజిల్లా కలెక్టర్ మరియు ఇంచార్జ్ మహిళ అభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ అధికారి కోయ శ్రీహర్షలి తెలిపారు. అంగన్వాడీ టీచర్గా పనిచేస్తున్న జె. ప్రమీల విధుల నిర్వహణకు సంబంధించి పలు ఆరోపణలు పేర్కొన్నట్లు కలెక్టర్ తెలిపారు. పిల్లలు, గర్భిణీలు, బాలింతలకు అందించాల్సిన సేవల అమలులో నిర్లక్ష్యం వహిస్తున్నట్లు, ముందస్తు సమాచారం లేకుండా అంగన్వాడీ కేంద్రాన్ని మూసివేసినట్లు తెలిపారు.ఆరోపణల తీవ్రత, లబ్ధిదారుల ప్రయోజనాలు, అంగన్వాడీ కేంద్రం ద్వారా ప్రభుత్వ సేవలు నిరంతరాయంగా కొనసాగాల్సిన అవసరాన్ని దృష్టిలో ఉంచుకొని, విషయం పూర్తిగా పరిశీలించబడే వరకు జె. ప్రమీలను అంగన్వాడీ సేవల నుంచి సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసినట్లు లిజిల్లా కలెక్టర్లి తెలిపారు.సస్పెన్షన్ కాలంలో ఓదెల-×× అంగన్వాడీ కేంద్రం సేవలకు అంతరాయం కలగకుండా సంబంధిత సూపర్వైజర్ అందుబాటులో ఉన్న అంగన్వాడీ టీచర్కు కేంద్రం పూర్తి బాధ్యతలు అప్పగించాలని కలెక్టర్ ఆదేశించారు. సీడీపీవో, సంబంధిత సూపర్వైజర్ ఉత్తర్వులను తక్షణమే అమలు చేసి నివేదిక సమర్పించాలని సూచించారు.అంగన్వాడీ కేంద్రాల ద్వారా చిన్నారులు, గర్భిణీలు, బాలింతలకు అందించే పౌష్టికాహారం, గుడ్లు, ఇతర సంక్షేమ సేవల్లో ఎలాంటి నిర్లక్ష్యాన్ని సహించబోమని జిల్లా కలెక్టర్లి స్పష్టం చేశారు.అంగన్వాడీ సిబ్బంది విధులను బాధ్యతాయుతంగా నిర్వహిస్తూ లబ్ధిదారులకు ప్రభుత్వ సేవలు సకాలంలో అందేలా చూడాలని ఆదేశించారు.

# ఫోరెన్సిక్ సేవలను మరింత సమర్థవంతంగా అందించాలి..




## కలెక్టర్ కోయ శ్రీహర్ష..

**○ రామగుండం ప్రభుత్వ వైద్య కళాశాల మోర్చరీలో మెరుగైన సదుపాయాలు..**

**○ 4 కోల్డ్ ఫ్రీజర్ బాక్సుల ఏర్పాటు..**

**○ కొత్త డిసెక్షన్ టేబుళ్లు, లైటింగ్తో ఆధునీకరణ..**

**గోదావరిఖని, జనంసాక్షి :** రామగుండం ప్రభుత్వ వైద్య కళాశాలలోని ఫోరెన్సిక్ మెడిసిన్ అండ్ టాక్సికాలజీ విభాగం ద్వారా ప్రజలకు, పోలీసు శాఖకు, న్యాయవ్యవస్థకు సకాలంలో నాణ్యమైన మెడికో-లీగల్ సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష తెలిపారు.ఫోరెన్సిక్ మెడిసిన్ అండ్ టాక్సికాలజీ విభాగంలో ప్రతి నెల సుమారు 30 మెడికో-లీగల్ పోస్టుమార్టంలు నిర్వహిస్తున్నారని, ఇందులో పలు క్లిష్టమైన, సవాళ్లతో కూడిన కేసులు కూడా ఉంటాయని కలెక్టర్ తెలిపారు. ఫోరెన్సిక్ వైద్యులు శాస్త్రీయ పద్ధతుల్లో, నిష్పక్షపాతంగా,సకాలంలో పోస్టుమార్టంలు నిర్వహిస్తూ పోలీసు శాఖ దర్యాప్తులో, న్యాయవ్యవస్థలో న్యాయం జరిగే ప్రక్రియలో కీలక సహకారం అందిస్తున్నారని పేర్కొన్నారు.ప్రభుత్వ నిబంధనల ప్రకారం అవసరమైన సందర్భాల్లో,ముఖ్యంగా శాంతి భద్రతలకు సంబంధించిన సమస్యలు, అత్యవసర పరిస్థితుల్లో రాత్రి వేళల్లో కూడా పోస్టుమార్టంలు నిర్వహిస్తున్నారని కలెక్టర్ తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో కూడా మెడికో-లీగల్ సేవలకు ఎలాంటి అంతరాయం లేకుండా అవసరమైన ఏర్పాట్లు చేయాలని సూచించారు.మోర్చరీలో సౌకర్యాలను మెరుగుపరిచే చర్యల్లో భాగంగా పునరుద్ధరణ పనులు చేపట్టి, సరైన లైటింగ్తో పాటు ఇతర అవసరమైన సదుపాయాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.పోస్టుమార్టం ప్రక్రియను మరింత సౌకర్యవంతంగా,శాస్త్రీయంగా నిర్వహించేందుకు కొత్త డిసెక్షన్ టేబుళ్లను కూడా ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. మృతదేహాలను సురక్షితంగా, గౌరవప్రదంగా భద్రపరిచేందుకు లిలి4 కోల్డ్ ఫ్రీజర్ బాక్సులను మంజూరు చేసి మోర్చరీకి అందజేసినట్లులిలి తెలిపారు. ఈ అదనపు సదుపాయాలు మృతదేహాల గౌరవం, భద్రత, సంరక్షణను కాపాడటంతో పాటు పోస్టుమార్టం ప్రక్రియను మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు ఉపయోగపడతాయని అన్నారు.

మెరుగైన మోర్చరీ సదుపాయాలతో ప్రజలకు, పోలీసు శాఖకు, న్యాయవ్యవస్థకు సకాలంలో నాణ్యమైన మెడికో-లీగల్ సేవలు అందించేందుకు మరింత అనుకూలమైన వాతావరణం ఏర్పడిందని తెలిపారు.ఫోరెన్సిక్ మెడిసిన్ అండ్ టాక్సికాలజీ విభాగం న్యాయ పరిరక్షణలో కీలక పాత్ర పోషిస్తున్నందున, శాస్త్రీయ పద్ధతులు, నిష్పక్షపాత విధానం, సకాలంలో సేవలందించడం వంటి అంశాలకు ప్రాధాన్యతనిస్తూ తమ విధులను సమర్థవంతంగా నిర్వహించాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# ఆగస్టు 17 నుంచి మండల స్థాయిలో ప్రజావాణి

**- జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష**

**- మండల ప్రజలు తమ దరఖాస్తులను మండల స్థాయిలోనే అందజేయాలి**

**- ప్రజల సౌకర్యార్థం జిల్లా కేంద్రానికి రావాల్సిన అవసరం లేదు**

**పెద్దపల్లి,ఆగస్టు 16(జనంసాక్షి) :**

ఆగస్టు 17వ తేదీ నుంచి ప్రజావాణి కార్యక్రమాన్ని మండల స్థాయిలో నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.మండల ప్రజలు తమ సమస్యలు, వినతులు, ఇతర దరఖాస్తులను మండల స్థాయిలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో సంబంధిత అధికారులకు అందజేయాలని సూచించారు.ప్రజల సౌకర్యార్థం ప్రజావాణి కార్యక్రమాన్ని మండల స్థాయిలో ప్రతి సోమవారం నిర్వహిస్తున్నందున,తమ సమస్యలు, వినతులు సమర్పించేందుకు జిల్లా కేంద్రానికి రావాల్సిన అవసరం లేదని కలెక్టర్ స్పష్టం చేశారు.మండల స్థాయిలో ప్రజల నుంచి స్వీకరించిన దరఖాస్తులను సంబంధిత అధికారులు పరిశీలించి, నిబంధనల మేరకు సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు.ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ సమస్యలు,వినతులను మండల స్థాయిలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో సమర్పించాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.



# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 16 (జనం సాక్షి)** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదివారం కామారెడ్డి జిల్లా బిచ్కుందకు విచ్చేశారు. జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావు కుమార్తె వివాహ విందు కార్యక్రమానికి హాజరైన ముఖ్యమంత్రిని జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కలెక్టర్ పుష్పగుచ్ఛం అందించి ముఖ్యమంత్రికి స్వాగతం పలికారు. అనంతరం కామారెడ్డి జిల్లాలో కొనసాగుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలు, ప్రజలకు అందుతున్న ప్రభుత్వ సేవలు తదితర అంశాలపై ముఖ్యమంత్రితో చర్చించారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులు పాల్గొన్నారు.



# గుంతల రహదారికి తాత్కాలిక మరమ్మతులు..

## ప్రజలకు ఉపశమనం

**సిరికొండ ఆగష్టు 16(జనంసాక్షి)**

పెద్ద వాల్గొట్ నుండి న్యావనంది చౌరస్తా వరకు గుంతలమయంగా మారిన రహదారికి తాత్కాలిక మరమ్మతులు చేపట్టి ప్రయాణానికి అనువుగా చేశారు. దీంతో చాలా రోజులుగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న చిన్నవాల్గొట్ గ్రామ ప్రజలకు కొంత ఉపశమనం లభించింది.

గత 20 రోజుల క్రితం కురిసిన భారీ వర్షాలకు కప్పలవాగు వద్ద కొండూరు బ్రిడ్జి దెబ్బతిని రాకపోకలు నిలిచిపోయిన నేపథ్యంలో ఈ రహదారే మండల ప్రజలకు ప్రధాన ప్రత్యామ్నాయ మార్గంగా మారింది. అయితే పెద్దవాల్గొట్ నుంచి న్యావనంది చౌరస్తా వరకు రహదారిపై భారీగా గుంతలు ఏర్పడటంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు.ఆగస్టు మొదటి వారంలో మిగతా 2లో



## జుక్కల్ ఎమ్మెల్యే కుమార్తె వివాహ విందుకు సీఎం రేవంత్ రెడ్డి

కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 16 (జనం సాక్షి )
జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు కుమార్తె జోనిట వివాహ విందు వేడుకకు తెలంగాణ ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై వధూవరులను ఆశీర్వదించారు. సీఎం రాకతో వివాహ వేడుక మరింత వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు, కామారెడ్డి జిల్లా డీసీసీ అధ్యక్షులు ఏలే మల్లికార్జున్ ముఖ్యమంత్రికి ఘన స్వాగతం పలికారు. వధూవరులు సుఖసంతోషాలతో జీవించాలని సీఎం ఆకాంక్షించారు. అనంతరం ఎమ్మెల్యే కుటుంబ సభ్యులను ఆత్మీయంగా కలుసుకున్నారు. వివాహ విందుకు మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రాజ్యసభ ఎంపీ వేం నరేందర్ రెడ్డి, టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, ప్రభుత్వ సలహాదారులు మహమ్మద్ షబ్బీర్ అలీ, పోచారం శ్రీనివాస్ రెడ్డి, ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్‌మోహన్ రావు, జహీరాబాద్ ఎంపీ సురేష్ కుమార్ షెట్కర్, నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవ్ రెడ్డి తదితరులు హాజరయ్యారు.



## జుక్కల్ ఎమ్మెల్యే కుమార్తె వివాహ విందుకు హాజరైన మున్సిపల్ చైర్‌పర్సన్ ఇప్ప ఉమారాణి శ్రీనివాస్

**కామారెడ్డి, జిల్లా ప్రతినిధిఆగస్టు 16 (జనంసాక్షి)**
జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంత్ రావు కుమార్తె వివాహ విందు కార్యక్రమానికి కామారెడ్డి మున్సిపల్ చైర్‌పర్సన్ ఇప్ప ఉమారాణి శ్రీనివాస్ హాజరయ్యారు. ఈ సందర్భంగా నూతన వధూవరులకు పుష్పగుచ్ఛం అందజేసి, వివాహ జీవితం సుఖసంతోషాలతో సాగాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. వివాహ విందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా హాజరయ్యారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్‌పర్సన్ ఇప్ప ఉమారాణి శ్రీనివాస్ ముఖ్యమంత్రికి పార్టీ కండువా కప్పి, ఆయన ఆశీస్సులు తీసుకున్నారు. కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు పాల్గొన్నారు.

## సిరికొండలో ప్రతి సోమవారం ప్రజావాణి

**సిరికొండ ఆగష్టు 16(జనంసాక్షి ):**
ప్రజల సమస్యలు, ఫిర్యాదులను నేరుగా స్వీకరించేందుకు సిరికొండలో ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ తెలిపారు. సోమవారం, 17-08-2026 నుంచి ప్రతి సోమవారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు సిరికొండ ఎంపీపీ కార్యాలయంలో ప్రజావాణి నిర్వహించబడుతుంది. మండల స్థాయి అధికారులు ప్రతి సోమవారం కార్యక్రమంలో పాల్గొని ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరిస్తారు. ప్రజలు తమ సమస్యలను ప్రజావాణి ద్వారా అధికారుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కారం పొందాలని అధికారులు కోరారు. ఈ విషయాన్ని ప్రజలకు తెలియజేయాలని పత్రికా మిత్రులను ఎంపీడీఓ కోరారు.



## ప్రపంచ సెయిలింగ్ ఛాంపియన్‌షిప్‌లో రజత పతకం సాధించిన రిశ్వితకు ఘన సన్మానం

**కామారెడ్డి జిల్లా, ప్రతినిధిఆగస్టు 16 (జనం సాక్షి)**
ఇటలీలో జరిగిన ప్రపంచ సెయిలింగ్ ఛాంపియన్‌షిప్ పోటీల్లో రజత పతకం సాధించి దేశానికి, తెలంగాణ రాష్ట్రానికి గర్వకారణంగా నిలిచిన రిశ్విత సుంచనకోటను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ ఘనంగా సన్మానించారు. ఆదివారం కామారెడ్డి నియోజకవర్గ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో రిశ్వితను శాలువాతో సత్కరించి అభినందించారు. అంతర్జాతీయ స్థాయిలో ప్రతిభను చాటుతూ రజత పతకం సాధించడం ఎంతో గర్వించదగ్గ విషయమని షబ్బీర్ అలీ పేర్కొన్నారు. రిశ్విత విజయం తెలంగాణ యువతకు, ముఖ్యంగా క్రీడాకారులకు స్ఫూర్తిదాయకమని అన్నారుఈ సందర్భంగా రిశ్విత సుంచనకోట మాట్లాడుతూ తనను సన్మానించి, ప్రోత్సహించి ఆర్థిక సహాయం అందించిన షబ్బీర్ అలీకి కృతజ్ఞతలు తెలిపారు. యువ క్రీడాకారులను ప్రోత్సహించడం ద్వారా మరింత మంది ప్రతిభావంతులు అంతర్జాతీయ స్థాయికి ఎదిగే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి, ఐరేనీ సందీప్ కుమార్, సుదర్శన్, గోనె శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## భీంగల్ పట్టణ మున్సిపల్ కార్మికులకు రేడియం జాకెట్లు దుస్తుల పంపిణీ

**భీంగల్ టౌన్, ఆగష్టు 16(జనంసాక్షి)**



భీంగల్ పట్టణ మున్సిపాలిటీ ఆధ్వర్యంలో కార్మికుల భద్రత, సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని మున్సిపల్ కార్మికులకు దుస్తులు, రేడియం జాకెట్లను మున్సిపల్ చైర్‌పర్సన్ బోదిరే నాగమణి స్వామి, మున్సిపల్ కమిషనర్ డి.గజానంద్ చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాత్రి వేళల్లో రోడ్ల పై విధులు నిర్వహించే పారిశుద్ధ్య కార్మికుల భద్రతకు రేడియం జాకెట్లు ఎంతో ఉపయోగపడతాయని, మున్సిపల్ కార్మికులు పట్టణ పరిశుభ్రత కోసం ప్రతిరోజూ అందిస్తున్న సేవలను ప్రజాప్రతినిధులు అభినందించారు. కార్మికుల సంక్షేమానికి మున్సిపాలిటీ ఎల్లప్పుడూ ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు జె జె నర్సయ్య, ఆరేపల్లి నాగేంద్ర, పర్స అనంతరావు అంజుమ్ అలీ, సందీప్, సంగ్య నాయక్, తోట సతీష్, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీసిద్ధరామేశ్వర స్వామి దేవాలయంలో అన్నదాన కార్యక్రమం

**భిక్కనూరు ఆగష్టు 16 (జనంసాక్షి):**
భిక్కనూరు మండల కేంద్రంలో గల ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీసిద్ధరామేశ్వర స్వామి స్వయంభూలింగ మహాక్షేత్రంలో శ్రావణమాసం పురస్కరించుకొని ప్రతిరోజు భక్తుల సౌకర్యార్థం నేల రోజుల పాటు భక్తుల సహకారంతో అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నారు, నిత్యఅన్నదాన కార్యక్రమంలో భాగంగా ఆదివారం రోజు హైదరాబాద్ కు చెందిన దంపతులు శ్రీనివాస్ ? 15000/-రూపాయలు దేవాలయంకు చెల్లించి రసీదు పొందారు,దంపతులకు ఆలయ ప్రధాన అర్చకులు కొడకండ్ల రామగిరి శర్మ శాలువాతో సత్కరించి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు, ఈకార్యక్రమంలో ఆలయ పున:నిర్మాణ కమిటీ అధ్యక్షులు తాటిపాముల లింబాద్రి, కమిటీసభ్యులు చీకోటి ప్రభాకర్ గుప్త,జూనియర్ అసిస్టెంట్ శ్యామ్ రాజ్, తదితరులు పాల్గొన్నారు.





# గుంతల రహదారికి తాత్కాలిక మరమ్మతులు..

### ప్రజలకు ఉపశమనం

సిరికొండ మండల పర్యటనకు వచ్చిన ఎమ్మెల్యే డా. ఆర్. భూపతి రెడ్డి దృష్టికి ప్రజాప్రతినిధులు ఈ రహదారి సమస్యను తీసుకెళ్లారు. సమస్యపై సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే సంబంధిత అధికారులతో మాట్లాడి తాత్కాలిక మరమ్మతులు చేపట్టేలా చర్యలు తీసుకున్నారు. సరైన సమయంలో స్పందించి రహదారి మరమ్మతులు చేయించిన ఎమ్మెల్యే డా. ఆర్. భూపతి రెడ్డికి చిన్నవాల్గొట్ గ్రామ సర్పంచ్ దడివే గణేష్, పాలకవర్గ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. రహదారికి శాశ్వత పరిష్కారం చూపించి పూర్తిస్థాయిలో అభివృద్ధి చేయాలని వారు కోరారు.

## భీంగల్ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఆగష్టు 17న ప్రజావాణి నిర్వహణ




**భీంగల్, ఆగష్టు 15(జనంసాక్షి)**
80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, ఈ నెల ఆగస్టు 17వ తేది సోమవారం నుండి రాష్ట్రంలోని ప్రతి మండలంలో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహిస్తామని తెలిపారు. త్వరలోనే ప్రజావాణి ఆన్ లైన్ విధానాన్ని తీసుకువస్తామని తద్వారా ప్రజలు రాష్ట్రంలోని ఎక్కడినుండైన పిర్యాదులు, దరఖాస్తులు చేసుకోవచ్చని తెలిపారు. ఈ సందర్భంగా భీంగల్ పట్టణంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఈ నెల ఆగస్టు 17న తేది సోమవారం ఉదయం నుండి మధ్యాహ్నం వరకు ప్రజావాణి కార్యక్రమ నిర్వహణ జరగనుంది.

## సర్వాయి సర్దార్ పాపన్న విగ్రహ ఆవిష్కరణ గౌడ గీత కార్మికులకు పీసిసి అధ్యక్షుడి ఆహ్వానం

**భీంగల్, ఆగష్టు 16(జనం సాక్షి)**
హైదరాబాద్ పట్టణంలోని ట్యాంక్ బండ్ వద్ద ఈ నెల ఆగష్టు 18వ తేది మంగళవారం రోజున మధ్యాహ్నం 3 గంటలకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి చేతుల మీదుగా సర్వాయి సర్దార్ పాపన్న గౌడ్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం జరగనుంది. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్రంలోని టీసిఎస్, టీఎఫ్టీ గౌడ సోదరులందరు పాల్గొనాలని తెలంగాణ పీసిసి అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ కోరారు. ఈ కార్యక్రమంలో గౌడ సోదరులు, టీసిఎస్, టీఎఫ్టీ లైసెన్సుదారులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా విజ్ఞప్తి చేశారు.



# కాంగ్రెస్ పార్టీ లో కష్టపడిన యువతకు గుర్తింపు ఎప్పుడు

## ◆భిక్కనూరు సొసైటీ అధ్యక్ష బాధ్యతలు ఎవరికి?

## ◆భిక్కనూరులో కాంగ్రెస్ యువ బలాన్ని మరింత బలోపేతం చేసే నిర్ణయం కోసం ఎదురుచూపులు

**భిక్కనూరు ఆగస్ట్ 15 (జనంసాక్షి)**
భిక్కనూరు మండలంలో కాంగ్రెస్ పార్టీకి యువతను మరింత చేరువ చేయడంలో చురుకుగా పనిచేసిన తాటిపాముల విజయ్ కుమార్ ,శ్రీరాం వెంకటేష్ పేర్లు ప్రస్తుతం సొసైటీ చైర్మన్ పదవి నేపథ్యంలో స్థానికంగా చర్చకు వస్తున్నాయి.పార్టీ కోసం నిరంతరం పనిచేస్తూ యువతను ఏకం చేయడంలో ముందుండిన ఈఇద్దరు నాయకుల్లో ఒకరికి అవకాశం కల్పిస్తే పార్టీకి మరింత బలం చేకూరుతుందని ప్రజల్లో అభిప్రాయం వ్యక్తమవుతోంది.
పార్టీ నాయకత్వం తీసుకునే ప్రతి నిర్ణయాన్ని గౌరవిస్తూ.. భిక్కనూరు రాజకీయ పరిస్థితులు,ప్రజల్లో ఉన్న ఆదరణ,యువతలో ఉన్న గుర్తింపును పరిగణనలోకి తీసుకుని నిర్ణయం తీసుకోవాలని స్థానికులు కోరుకుంటున్నారు.

**యువతకు కాంగ్రెస్‌ను చేరువ చేసిన నాయకత్వం**
భిక్కనూరులో కాంగ్రెస్ పార్టీ కార్యక్రమాలకు యువతను పెద్ద సంఖ్యలో సమీకరించడంలో తాటిపాముల విజయ్ కుమార్, శ్రీరాం వెంకటేష్ కీలకంగా పనిచేశారని పార్టీ శ్రేణుల్లో చర్చ ఉంది.
పార్టీలకు అతీతంగా యువతతో స్నేహపూర్వక సంబంధాలు కొనసాగిస్తూ.. వివిధ వర్గాలకు చెందిన యువతను కాంగ్రెస్ కార్యక్రమాల వైపు తీసుకురావడంలో వీరి పాత్ర కీలకంగా ఉందని స్థానికులు చెబుతున్నారు.
యువతలో పార్టీపై నమ్మకం పెంచేందుకు పనిచేసే నాయకత్వానికి మరింత ప్రోత్సాహం లభిస్తే.. భవిష్యత్‌లో కాంగ్రెస్‌పార్టీ మరింత బలోపేతం అవుతుందని పలువురు అభిప్రాయపడుతున్నారు.

**ఎన్నికల సమయంలోనూ చురుకైన పాత్ర కీలకం**
గ్రామసర్పంచ్ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ అభ్యర్థులకు మద్దతుగా యువతను సమీకరించడంలో తాటిపాముల విజయ్‌కుమార్, శ్రీరామ్ వెంకటేష్‌లు చురుకుగా పనిచేశారని వారి అనుచరులు పేర్కొంటున్నారు.
ఎన్నికల సమయంలో యువతను ఒకే వేదికపైకి తీసుకురావడం,పార్టీ కార్యక్రమాలకు పెద్ద సంఖ్యలో హాజరయ్యేలా చేయడంలో వీరు చూపిన చొరవ స్థానికంగా గుర్తింపు పొందిందని చెబుతున్నారు.
దీంతో ఎన్నికల తర్వాత కూడా యువతకు ప్రాధాన్యం ఇచ్చే విధంగా పార్టీ భవిష్యత్ నాయకత్వాన్ని తీర్చిదిద్దాలని ప్రజలు కోరుకుంటున్నారు.
తాటిపాముల విజయ్ కుమార్ పదవి లేకున్నా పార్టీ కోసం ముందుండి అన్ని విధాల సహకరించిన గుర్తింపు ఉంది.
తాటిపాముల విజయ్ సర్పంచ్ పదవిపై ఆసక్తి చూపినప్పటికీ రిజర్వేషన్ కారణంగా పోటీకి దూరంగా ఉండాల్సి వచ్చిందని ఆయన వర్గం చెబుతోంది. అయినప్పటికీ పార్టీ కార్యక్రమాలకు దూరం కాకుండా యువతతో కలిసి పనిచేస్తూ తన రాజకీయ చురుకుదనాన్ని కొనసాగించారని పేర్కొంటున్నారు.
పదవి ఉన్నా లేకపోయినా పార్టీ కోసం పనిచేసే నాయకత్వాన్ని గుర్తించి తగిన సమయంలో అవకాశాలు కల్పిస్తే.. అది యువతలో మరింత ఉత్సాహాన్ని నింపుతుందని స్థానికులు అంటున్నారు.

**శ్రీరామ్ వెంకటేష్‌కు యువతతో ప్రత్యేక గుర్తింపు ఉంది**
శ్రీరామ్ వెంకటేష్ కూడా సామాజిక కార్యక్రమాలతో పాటు కాంగ్రెస్ పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటూ యువతతో సన్నిహిత సంబంధాలు కొనసాగిస్తున్నారని ఆయన అనుచరులు చెబుతున్నారు.
స్వచ్ఛంద సంస్థ ద్వారా సామాజిక సేవా కార్యక్రమాల్లో పనిచేసిన అనుభవం, అనంతరం రాజకీయంగా చురుకుగా వ్యవహరించడం ఆయనకు ప్రత్యేక గుర్తింపు తీసుకువచ్చిందని పేర్కొంటున్నారు.

**ప్రజల ఆకాంక్ష ఒక్కటే.. వీరిలో ఒకరికి అవకాశం కల్పించాలి**
సొసైటీ చైర్మన్ పదవి విషయంలో పార్టీ నాయకత్వం అనేక అంశాలను పరిగణనలోకి తీసుకుంటుంది. అయితే భిక్కనూరులో పార్టీ కోసం ఇప్పటికే పనిచేస్తున్న, ప్రజల్లో మరియు యువతలో మంచి పరిచయం ఉన్న నాయకత్వానికి అవకాశం ఇస్తే పార్టీకి మరింత ఉపయోగకరంగా ఉంటుందని స్థానికంగా అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.
ఈ నేపథ్యంలో తాటిపాముల విజయ్ కుమార్, శ్రీరామ్ వెంకటేష్‌లలో ఒకరికి సొసైటీ చైర్మన్ బాధ్యతలు



అప్పగిస్తే.. అది యువతకు మంచి ప్రోత్సాహంగా మారడంతో పాటు పార్టీకి భవిష్యత్‌లో మరింత బలమైన యువ నాయకత్వాన్ని అందించే అవకాశం ఉంటుందని పలువురు అంటున్నారు.

**కొత్త నాయకత్వాన్ని గౌరవిస్తూనే.. ఇప్పటికే ఉన్న బలాన్ని మరింత పెంచాలి**
కాంగ్రెస్ పార్టీ ఎప్పటికప్పుడు కొత్త నాయకత్వాన్ని ప్రోత్సహించే పార్టీగా ముందుకు సాగుతుండగా.. ఇప్పటికే ప్రజల్లో మంచి పరిచయం, యువతలో ఆదరణ సంపాదించిన నాయకత్వాన్ని కూడా మరింత బలోపేతం చేయడం పార్టీకి ప్రయోజనకరమని స్థానికులు భావిస్తున్నారు.
కొత్తగా వచ్చే నాయకులకు అవకాశాలు కల్పించడంతో పాటు.. పార్టీ కోసం కష్టపడి పనిచేసిన వారికి తగిన బాధ్యతలు అప్పగించడం ద్వారా అనుభవం,యువశక్తి రెండింటినీ కలిపి పార్టీని మరింత బలంగా ముందుకు తీసుకెళ్లవచ్చని అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

**సొసైటీ పదవి.. యువతకు ఒక సందేశం**
సొసైటీ చైర్మన్ పదవి కేవలం ఒక బాధ్యత మాత్రమే కాకుండా.. పార్టీ కోసం పనిచేస్తున్న యువతకు ఒక ప్రోత్సాహక సంకేతంగా కూడా నిలుస్తుందని స్థానికులు అంటున్నారు.
"పార్టీ కోసం పనిచేస్తే గుర్తింపు లభిస్తుంది.. ప్రజల్లో ఉండి పనిచేస్తే బాధ్యతలు వస్తాయి" అనే నమ్మకం యువతలో మరింత బలపడేలా నిర్ణయం ఉండాలని వారు కోరుకుంటున్నారు.

**భిక్కనూరు ప్రజల ఆకాంక్షకు ప్రాధాన్యం ఇస్తారా?**
సొసైటీ చైర్మన్ పదవిపై తుది నిర్ణయం పార్టీ నాయకత్వం తీసుకోనుంది.అయితే భిక్కనూరు ప్రజలు,ముఖ్యంగా యువతలో మాత్రం తాటిపాముల విజయ్ కుమార్, శ్రీరామ్ వెంకటేష్‌లలో ఒకరికి అవకాశం కల్పించాలన్న ఆకాంక్ష బలంగా వినిపిస్తోంది.
పార్టీకి ఇప్పటికే ఉన్న యువ బలాన్ని మరింత విస్తరించేలా, ప్రజల్లో మంచి పేరు ఉన్న నాయకత్వాన్ని ప్రోత్సహించేలా నిర్ణయం తీసుకుంటే భిక్కనూరులో కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతం అవుతుందనే ఆశాభావం వ్యక్తమవుతోంది.
పార్టీ కోసం కష్టపడిన యువతకు గుర్తింపు.. ప్రజల ఆకాంక్షకు గౌరవం.. భవిష్యత్ నాయకత్వానికి ప్రోత్సాహం ? ఈ మూడు లక్ష్యాలను సమన్వయం చేసే నిర్ణయం కోసం భిక్కనూరు ప్రజలు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ప్రజల నిర్ణయం పై పార్టీ తీసుకుని నిర్ణయాన్ని ప్రజలు గమనిస్తున్నారు పని చేసిన వ్యక్తులను పార్టీ గుర్తిస్తుందా లేదా నూతనంగా పార్టీలోకి వ్యక్తులకు అవకాశం కల్పిస్తుందా ప్రజలు గమనిస్తున్నారు. ఏది ఏమైనప్పటికీ కాలా అనుగుణంగా వేచి చూడాలి అని గ్రామ ప్రజలు ఎదురుచూస్తున్నారు.

## మల్లారెడ్డిపేటలో ట్రాఫిక్ నిబంధనలపై ప్రజలకు అవగాహన

**గంభీరావుపేట ఆగస్టు 16 జనం సాక్షి;**
గంభీరావుపేట మండలం మల్లారెడ్డిపేట గ్రామంలో ఎస్సై శ్రీకాంత్ ఆధ్వర్యంలో కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ నిబంధనలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించాలని, మద్యం సేవించి వాహనాలు నడపవద్దని, ట్రిపుల్ రైడింగ్‌కు దూరంగా ఉండాలని సూచించారు. వర్షాకాలంలో రాత్రి వేళల్లో పాముకాట్లు, విషపూరిత కీటకాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అలాగే సైబర్ నేరాలు, డ్రగ్స్ వినియోగం వల్ల కలిగే నష్టాలు, చట్టపరమైన పరిణామాలపై ప్రజలకు అవగాహన కల్పించారు.



## అనారోగ్యంతో మృతి చెందిన ఫోటోగ్రాఫర్

**కుటుంబానికి 4 లక్షల 10 వేలు తెలంగాణ రాష్ట్ర అసోసియేషన్ అందజేత**

**కరీంనగర్ అర్బన్, ఆగస్టు 16 (జనంసాక్షి) :**
కరీంనగర్ జిల్లాకు చెందిన మహిమాల సంధ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా, ఆమె కుటుంబానికి తెలంగాణ అసోసియేషన్ ఆధ్వర్యంలో రూ.4,10,000 కుటుంబ భరోసా ఆర్థిక సహాయం అందజేశారు. 183వ రాష్ట్ర అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి రవి ఆధ్వర్యంలో ఉమ్మడి కరీంనగర్, వరంగల్ జిల్లాల ఇంచార్జ్ భూపతి సూరిబాబు చేతుల మీదుగా బాధిత కుటుంబానికి నాలుగు లక్షల పదివేల రూపాయలను అందచేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఫోటో, వీడియో గ్రాఫర్ ప్రెసిడెంట్ కొప్పుల కనకారావు, నైస్ రఫీ, నాగిశెట్టి రమేష్, సౌత్ ఇండియా అసోసియేషన్ రాజేశ్వర్ రెడ్డి, బొంగోని మధు, మియాపురం రాజు, లక్ష్మణ్, శంకరాచారి, మాటూరి రంజిత్, తదితరులు ఫోటో వీడియో గ్రాఫర్స్ పాల్గొన్నారు.





## 21వ డివిజన్ విజయదుర్గ కాలనీలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన

**కరీంనగర్ బ్యూరో, ఆగస్టు 16 (జనంసాక్షి) :**
కరీంనగర్ నగరపాలక సంస్థ అభివృద్ధి కార్యక్రమాలలో భాగంగా 21వ డివిజన్ విద్యానగర్ పరిధిలోని విజయదుర్గ కాలనీ రోడ్డు నెంబర్ 1 లో నూతనంగా చేపట్టనున్న సిసి రోడ్డు నిర్మాణ పనులకు ఆదివారం భూమిపూజ కార్యక్రమం నిర్వహించారు. స్థానిక కార్పొరేటర్ వరాల నర్సింగం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి నగరపాలక సంస్థ మేయర్ కొలగాని శ్రీనివాస్, బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, డిప్యూటీ మేయర్ యాదగిరి సునీల్ రావు ముఖ్య అతిథులుగా హాజరై, కొబ్బరికాయ కొట్టి నూతన సిసి రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేశం, కాలనీ పెద్దలు బి. రత్నాకర్ రెడ్డితో పాటు స్థానిక నాయకులు, కాలనీవాసులు పాల్గొన్నారు.

## గుజ్జుల జన్మదినం సందర్భంగా ఆసుపత్రిలో పండ్ల పంపిణీ

**సుల్తానాబాద్,ఆగస్టు 16(జనంసాక్షి) :** పెద్దపల్లి మాజీ శాసనసభ్యులు బిజెపి సీనియర్ నేత గుజ్జుల రామకృష్ణారెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని బిజెపి మున్సిపల్ అధ్యక్షులు కూకట్ల నాగరాజు ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్ల పంపిణీ చేశారు. అంతేకాకుండా పురాతన ఆలయం అయినా శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో కూకట్ల నాగరాజు తోపాటు, మాజీ మండల అధ్యక్షులు కొమ్ము తిరుపతి యాదవ్, మాజీ పట్టణ అధ్యక్షులు ఎల్లంకి రాజన్న, ఉపాధ్యక్షులు భూసారపు సంపత్, గజబింకర్ పవన్, ఎనగందుల సతీష్, జిల్లా బీజేవైఎం కార్యదర్శి బుర్ర సతీష్ గౌడ్,దళిత మోర్చా అధ్యక్షులు ఇనుగాల శ్రీనివాస్, మహిళా మోర్చా అధ్యక్షురాలు మాటూరీ లత, పట్టణ కార్యదర్శి ఆగండ్ల శంకర్, పోచంపల్లి ఈశ్వర్,దేశెట్టి సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కూకట్ల నాగరాజు మాట్లాడుతూ గుజ్జుల రామకృష్ణారెడ్డి పెద్దపెల్లి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశారని తెలిపారు. గుజ్జుల రామకృష్ణారెడ్డి ఆయురారోగ్యాలతో ఉండాలని రాజకీయ రంగంలో ఉన్నత పదవులు పొందాలని కోరారు.

**కామణి రాజేంద్రప్రసాద్ ఆధ్వర్యంలో అన్నదానం**





గుజ్జుల రామకృష్ణారెడ్డి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని బిజెపి జిల్లా కోశాధికారి కామని రాజేంద్రప్రసాద్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

## జూలపల్లి మండల కేంద్రంలోని 7వ వార్డు సభ్యులు మానుమండ్ల రాజమ్మ ను ఘనంగా సన్మానించిన దళిత సంఘాలు



**జూలపల్లి,ఆగస్టు 16(జనంసాక్షి) :** జూలపల్లి మండల కేంద్రంలో ఆదివారం అంబేద్కర్ సంఘం అధ్యక్షులు నేరువట్ల ఆనంద్ ఆధ్వర్యంలో7వ వార్డ్ సభ్యులు మానుమండ్ల రామమ్మ నీ శాలువాతో ఘనంగా సన్మానించారు. అంబేద్కర్ సంఘ నాయకులు అధ్యక్షులు ఆనంద్ మాట్లాడుతూ మానుమండ్ల రామమ్మ గ్రామపంచాయతీ కార్మికురాలుగా పనిచేసి అదే గ్రామపంచాయతీకి 7వార్డ్ లో జనరల్ మహిళ లో పోటీ చేసి యూనియన్‌గా ఎన్నికైన సందర్భంగా మా దళిత సంఘాలు సంతోషిస్తున్నాము అన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సార్ రాసిన భారత రాజ్యాంగం ఫలితమే అని తెలిపారు. 7వార్డ్ లో గుడ్ మార్నింగ్ ప్రోగ్రాం ద్వారా ఇంటింటికి వెళ్లి ప్రజా సమస్య తెలుసుకుంటూ గ్రామపంచాయతీ పాలకవర్గం సహాయంతో 7వార్డ్ ను అభివృద్ధి పథంలో తీసుకు వెళ్తూ సేవలందిస్తుంది కాబట్టి రామమ్మ కి అంబేద్కర్ సంఘం నాయకుల అందరం సన్మానించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో నెరువట్ల దుర్గయ్య, మానుమండ్ల మల్లేశం, ఎదుల్ల మల్లేశం, మానుమండ్ల దుర్గయ్య,నేరువట్ల కిష్టయ్య,మానుమండ్ల భూమయ్య, నెరువట్ల రాజు,బెజ్జంకి సతీష్,ఇరుగురాళ్ల ప్రభాకర్,అవునూరి కుమార్, మానుమండ్ల దుర్గయ్య,మానుమండ్ల రాజయ్య,మానుమండ్ల తిరుపతి,మానుమండ్ల వేణు,తదితరులు పాల్గొన్నారు.





## కారు డ్రైవర్ జహంగీర్ మృతితో సుల్తానాబాద్ లో విషాదం

**- నీరుకుల్ల మానేరు వాగులో గల్లంతైన జహంగీర్**

**- సర్పంచ్ కాంపల్లి సతీష్ చొరవతో గజ ఈతగాల్లు ప్రవేశం**

**- శవాన్ని బయటికి తీసిన వైనం**

సుల్తానాబాద్,ఆగస్టు 16(జనంసాక్షి) : సుల్తానాబాద్ పట్టణానికి చెందిన కార్ డ్రైవర్ జహంగీర్ ఆదివారం నీరుకుల్ల మానేరు వాగులో గల్లంతై మరణించడంతో సుల్తానాబాద్ లో విషాదఛాయలు నెలకొన్నాయి. జహంగీర్ తమ కుటుంబ సభ్యులతో కలిసి నీరుకుల్ల మానేరు వాగుకు పిక్నిక్కు వెళ్లారు. జహంగీర్(43) పక్కనే ఉన్నటువంటి, మానేరు వాగులో గల్లంతయినాడన్న సమాచారం తెలుసుకున్న, నీరుకుల్ల సర్పంచ్ కాంపల్లి సతీష్, గజ ఈతగాళ్లు అయినటువంటి కుమార్, శివలు, మానేరు వాగులోకి వెళ్లి జహంగీర్ శవాన్ని బయటికి తీసుకువచ్చారు. బంధువులు శవ పంచామ కోసం సుల్తానాబాద్ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. జహంగీర్ కు ఇద్దరు అమ్మాయిలు న్నారు. నిరుపేద కుటుంబానికి చెందిన జహంగీర్ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని మైనార్టీ నేతలు సలీం, గోరే , పుచ్చు, నదీమ్, కలీం సర్వర్, హైదర్,రఫిక్ తదితరులు కోరారు.



## తొట్ల రాఘవేంద్రను మర్యాదపూర్వకంగా కలిసిన డీఎస్పీ నేతలు

**◆ బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీని బలోపేతం చేయండి**

**◆ తొట్ల రాఘవేంద్ర ముదిరాజ్**

**సుల్తానాబాద్,ఆగస్టు 16(జనంసాక్షి) :** పెద్దపల్లి జిల్లాలో బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీని బలోపేతం చేయాలని జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు తొట్ల రాఘవేంద్ర ముదిరాజ్ సూచించారు. బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు తొట్ల రాఘవేంద్ర ముదిరాజ్, రాష్ట్ర కార్యదర్శి చిలువేరు శ్రీకాంత్ లు, శనివారం బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీని బలోపేతం చేయడంలో భాగంగా విచ్చేయగా, వారిని డి.ఎస్.పి పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు మాతంగి రేవంత్, డి.ఎస్.పి, బీసీ,ఎస్సీ,ఎస్టీ,జేఏసీ నేతలు నేతలు ఆవు నూరి సతీష్,ఎదుల్ల శంకరయ్య, క్యాదాసి రమేష్, కుక్క అవినాష్ ఆరేపల్లి జైకర్ బాబు,తదితరులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు రాఘవేంద్ర ముదిరాజ్, చిలువేరు శ్రీకాంత్ మాట్లాడుతూ, పెద్దపల్లి జిల్లాలో బీసీ,ఎస్సీ,ఎస్టీ జేఏసీని బలోపేతం చేయాలని సూచించారు. రానున్న అసెంబ్లీ ఎన్నికల నాటికి బీసీ,ఎస్సీ,ఎస్టీ,జేఏసీ బలమైన శక్తిగా ఎదగాలని, ప్రతి ఒక్కరు పాటుపడాలని సూచించారు.

## సీనియర్ జర్నలిస్టు కుమార్ యాదవ్ కుటుంబాన్ని పరామర్శించిన ప్రభుత్వ విప్



**పెద్దపల్లి,ఆగస్టు 16(జనంసాక్షి) :** పెద్దపల్లి ఆంధ్రజ్యోతి కెమెరా మ్యాన్ కుమార్ యాదవ్ తండ్రి వెంకటయ్య ఇటీవల కాలంలో మరణించడంతో ఆదివారం రోజున కరీంనగర్ రూరల్ చెర్లభూత్కూర్ గ్రామంలోని వారి నివాసానికి వెళ్లి కుమార్ ని వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన ప్రభుత్వవిప్ పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణరావు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మరియు కరీంనగర్ మార్కెట్ చైర్మన్,కార్పొరేటర్ మరియు కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు,నాయకులు, కార్యకర్తలు,గ్రామస్తులు,తదితరులు పాల్గొన్నారు.

## వివాహ వేడుకల్లో పాల్గొన్న తాళ్లపల్లి



**సుల్తానాబాద్,ఆగస్టు 16(జనంసాక్షి) :** మండలంలోని కాట్నపల్లి గ్రామానికి చెందిన యువ ఇంజనీర్ దాసరి అరవింద్ వివాహానికి బిసి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు తాళ్లపల్లి మనోజ్ గౌడ్ హాజరై వధూవరులను ఆశీర్వదించారు. ఆయన వెంట యువత పాల్గొన్నారు.

## తబిత ఆశ్రమంలో గుజ్జుల రామకృష్ణారెడ్డి జన్మదిన వేడుకలు..

**- ఆశ్రమానికి బియ్యం..నిత్యావసర సరుకులు అందజేత..**

**అంతర్గాం, జనంసాక్షి :** స్థానిక తబిత ఆశ్రమంలో మాజీ ఎమ్మెల్యే, సీనియర్ బీజేపీ నాయకులు గుజ్జుల రామకృష్ణారెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. రామగుండం బీజేపీ ఇంచార్జ్ కందుల సంధ్యారాణ సూచన మేరకు బీజేపీ మండల అధ్యక్షుల ఆధ్వర్యంలో చేపట్టారు. ఈ సందర్భంగా ఆశ్రమానికి ఒక క్వింటాల్ బియ్యం, నిత్యావసర సరుకులు అందజేయడంతో పాటు విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ విద్యార్థి దశలోనే ఏబీవీపీ నాయకుడిగా ప్రజా జీవితాన్ని ప్రారంభించిన గుజ్జుల రామకృష్ణారెడ్డి 25 ఏళ్ల వయసులో ఖమ్మర్‌ఖాన్‌పేట సర్పంచ్‌గా, 29 ఏళ్లకే జిల్లా బీజేపీ అధ్యక్షుడిగా, ధర్మారం వైస్ ఎంపీపీగా, ఉమ్మడి కరీంనగర్ జిల్లా సర్పంచుల ఫోరం అధ్యక్షుడిగా,వివిధ బాధ్యతలు నిర్వర్తిస్తూ ఉమ్మడి కరీంనగర్ జిల్లా,ఉత్తర తెలంగాణలో బీజేపీ అభివృద్ధికి కీలకపాత్ర పోషించారని కొనియాడారు. పెద్దపల్లి ఎమ్మెల్యేగా పనిచేసిన సమయంలో నియోజకవర్గంలోని మారుమూల గ్రామాలకు రోడ్లు, వాగులపై వంతెనలు,తాగునీటి సౌకర్యాలు, విద్యా-వైద్య రంగాల్లో అనేక మౌలిక వసతులు కల్పించారని తెలిపారు. అలాగే ఎలిగేడు మండల ఏర్పాటు, మంథని ఫ్లైఓవర్ బ్రిడ్జి, ఎస్ఆర్ఎస్పీ



కాలువలకు చివరి ఆయకట్టు వరకు సీసీ లైనింగ్ వంటి అనేక అభివృద్ధి కార్యక్రమాలు ఆయన కృషికి నిదర్శనమని పేర్కొన్నారు.

అప్పటి క్లిష్ట పరిస్థితుల్లో సైతం ప్రజలకు అండగా నిలిచి, నక్సలిజం ప్రభావిత కాలంలో అనేక మంది ప్రాణాలను కాపాడేందుకు ధైర్యంగా పనిచేసిన నాయకుడిగా గుజ్జుల రామకృష్ణారెడ్డి సేవలు చిరస్మరణీయమని నాయకులు అన్నారు. రాజకీయాలకు అతీతంగా ఎందరో నాయకులకు, కార్యకర్తలకు రాజకీయ ఓనమాలు నేర్పిన మార్గదర్శిగా, గురువుగా ఆయన నిలిచారని, ఆయన శిష్యులుగా రాజకీయాల్లో ఎదిగిన అనేక మంది నేడు వివిధ స్థాయిల్లో ఉన్నారని తెలిపారు. ప్రజలకు, కార్యకర్తలకు అవసరమైన సమయంలో అండగా నిలిచిన ఆయన సేవా స్ఫూర్తి నేటి తరానికి ఆదర్శమని పేర్కొన్నారు.

## సింగరేణి కోల్ మైన్స్ లేబర్ యూనియన్ నూతన కార్యాలయ ప్రారంభం..

గోదావరిఖని, జనంసాక్షి : సింగరేణి కోల్ మైన్స్ లేబర్ యూనియన్ (ఐఎన్‌టీయూసీ) ఆర్‌జీ-1 బ్రాంచ్ నూతన కార్యాలయాన్ని యూనియన్ సెక్రటరీ జనరల్ డాక్టర్ బి.జనక్‌ప్రసాద్ ఆదివారం ఘనంగా ప్రారంభించారు. స్థానిక గోదావరిఖని జీఎం కాలనీలో ఏర్పాటు చేసిన నూతన కార్యాలయ ప్రారంభోత్సవ కార్యక్రమం ఆర్‌జీ-1 వైస్ ప్రెసిడెంట్ కె.సదానందం అధ్యక్షతన జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఐఎన్‌టీయూసీ సెక్రటరీ జనరల్ డాక్టర్ బి.జనక్‌ప్రసాద్ రిబ్బన్ కట్‌చేసి నూతన కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్మికుల సమస్యలు, సంక్షేమం, హక్కుల పరిరక్షణకు నూతన కార్యాలయం మరింత సమర్థవంతమైన వేదికగా నిలవాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సింగరేణి ఆర్‌జీ-1 జనరల్ మేనేజర్ లలిత్‌కుమార్ పాల్గొని యూనియన్ నాయకులకు శుభాకాంక్షలు తెలిపారు. అలాగే ఐఎన్‌టీయూసీ సెంట్రల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్లు నరసింహ రెడ్డి,పి.ధర్మపురి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ సింగరేణి కార్మికుల సంక్షేమం, ఉద్యోగ భద్రత, న్యాయమైన వేతనాలు, మెరుగైన పని పరిస్థితులు,కార్మికుల హక్కుల పరిరక్షణ కోసం ఐఎన్‌టీయూసీ ఎల్లప్పుడూ ముందుండి పోరాడుతుందని తెలిపారు. కార్మికులకు అందుబాటులో ఉండే విధంగా నూతన కార్యాలయం పనిచేస్తుందని, కార్మికుల సమస్యలను సంబంధిత యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తామని పేర్కొన్నారు.

సింగరేణి సంస్థ అభివృద్ధితో పాటు కార్మికుల సంక్షేమం కూడా సమాంతరంగా కొనసాగాలని, కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను చర్చలు, చట్టబద్ధమైన పోరాటాల ద్వారా పరిష్కరించేందుకు ఐఎన్‌టీయూసీ కట్టుబడి ఉందని నాయకులు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఐఎన్‌టీయూసీ సెంట్రల్, ఆర్‌జీ-1 బ్రాంచ్, వివిధ పిట్ కమిటీల నాయకులు, ప్రతినిధులు,కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రాంనగర్ కూరగాయల వ్యాపారులకు పెద్ద గొడుగుల పంపిణీ

కరీంనగర్ టౌన్ ఆగస్టు 16, ( జనం సాక్షి) ఎండ, వర్షాన్ని లెక్కచేయకుండా ప్రతిరోజూ రోడ్డు పక్కన కూరగాయలు విక్రయిస్తూ జీవనం సాగిస్తున్న వ్యాపారులకు అండగా అలయన్స్ క్లబ్ ఆఫ్ మానేరు, వాసుదేవా హాస్పిటల్ సంయుక్తంగా సేవా కార్యక్రమాన్ని చేపట్టాయి. రాంనగర్ ప్రాంతంలోని కూరగాయల వ్యాపారులకు ఎండ, వర్షం నుంచి రక్షణ కల్పించేందుకు ప్రత్యేకంగా తయారు చేయించిన పెద్ద గొడుగులను ఉచితంగా పంపిణీ చేశారు.

కూరగాయల వ్యాపారులు బహిరంగ ప్రదేశాల్లో వ్యాపారం నిర్వహిస్తుండటంతో ఎండ తీవ్రత, వర్షాల సమయంలో అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యను గుర్తించిన నిర్వాహకులు వారికి ఉపయోగపడే విధంగా పెద్ద పరిమాణంలో గొడుగులను తయారు చేయించి అందజేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులకు గొడుగులను అందించి, వారి దైనందిన వ్యాపారానికి కొంత మేర ఉపశమనం కల్పించే ప్రయత్నం చేశారు.అనంతరం అలయన్స్ క్లబ్ ఆఫ్ మానేరు?స్వదేశీ సంస్థ నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలు, సంస్థ లక్ష్యాలను నిర్వాహకులు వివరించారు. సమాజంలోని అవసరమైన వర్గాలకు తమ వంతు సహాయం అందించడమే సంస్థ ప్రధాన ఉద్దేశమని తెలిపారు. సేవా కార్యక్రమాలను భవిష్యత్తులోనూ కొనసాగిస్తామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమానికి లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు. తమ వృత్తిలో ఎండ, వర్షం వల్ల ఎదురయ్యే ఇబ్బందులు తగ్గుతాయని, పెద్ద గొడుగులు తమకు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని చెప్పారు.రెండో విడతలో కట్టరాంపూర్, భగత్‌నగర్ ప్రాంతాల్లోని మరికొంతమంది కూరగాయల వ్యాపారులకు కూడా ఇదే విధంగా పెద్ద గొడుగులను ఉచితంగా పంపిణీ చేయనున్నట్లు నిర్వాహకులు వెల్లడించారు. అవసరమైన వారికి సేవా కార్యక్రమాలను విస్తరించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ సేవా కార్యక్రమానికి డాక్టర్ ఎలగందుల శ్రీనివాస్ ? వాసుదేవా హాస్పిటల్, బత్తిని శ్రీనివాస్ ?




అలయన్స్ క్లబ్ ఆఫ్ మానేరు చార్టర్డ్ ప్రెసిడెంట్, కొంజర్ల మహేష్, ఇంజనీర్ కోలా అన్నారెడ్డి దాతలుగా వ్యవహరించారు.కార్యక్రమంలో డాక్టర్ ఎలగందుల శ్రీనివాస్, కొంజర్ల మహేష్, బత్తిని శ్రీనివాస్, కార్యదర్శి గుగ్గిల్ల సత్యం, కోశాధికారి కే. అంజిబాబు, ఉపాధ్యక్షుడు అర్జిత్ సింగ్, పీఆర్వో కుదుజ్, రాజేశం, శ్రీకాంత్, శంకర్, శ్రీనివాస్, ఈద కుమారస్వామి, పులాల శ్యామ్, పండుగ నాగరాజు, సాగర్ రెడ్డి, ప్రసాద్, గాలిపెల్లి నాగేశ్వర్, చెరిమల వెంకటేశ్వర్లు, అల్లాడి ఆనంద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## ఆదివరాహస్వామి ఆలయ చైర్మన్ దామోదర్ ను సన్మానించిన మంథని మున్సిపల్ చైర్మన్

**కమాన్ పూర్, ఆగస్టు 16, ( జనంసాక్షి) :**
పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ మండల కేంద్రంలోని స్వయంభు శ్రీ ఆదివరాహస్వామిని ఆదివారం మంథని మున్సిపల్ చైర్మన్ ఓడ్నాల శ్రీనివాస్ దంపతులు దర్శించుకున్నారు. అనంతరం ఆలయ కమిటీ చైర్మన్ ముస్త్యాల దామోదర్, డైరెక్టర్లను మున్సిపల్ చైర్మన్ ఓడ్నాల శ్రీనివాస్ శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కూర కోటేష్, ఎమ్మెస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా డైరెక్టర్ సదానందంకు లంబాడిపల్లె యాదవుల ఘన సన్మానం..

**చిగురుమామిడి ఆగష్టు 16 (జనంసాక్షి):**
గొర్రెల పెంపకం దారుల సహకార సంఘం జిల్లా డైరెక్టర్ గా ఇటీవల ఎన్నికైన ముక్కెర సదానందం యాదవ్ ను లంబాడిపల్లె యాదవ సంఘం అధ్యక్షులు చందబోయిన సంపత్ యాదవ్ ఆధ్వర్యంలో శాలువాలు కప్పి ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా యాదవ సంఘం నాయకులు మాట్లాడుతూ చిగురుమామిడి మండలంలోని అన్ని గ్రామాల్లో ఉన్న యాదవుల అభివృద్ధికి, వారి సంక్షేమానికి,యాదవుల సమస్యల పరిష్కారానికి డైరెక్టర్ సదానందం కృషి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో చందబోయిన ఎల్లయ్య,చందాబోయిన పరుశరాములు,నక్క రాజేందర్,చందబోయిన లక్ష్మయ్య,జీల అనిల్,జీల రేవంత్,నక్క శివకుమార్,జీల రాజు,నక్క సంపత్,నక్క పరుశరాములు,సందపోయిన పవన్,జీల చంద్రయ్య,జీల ఐలయ్య,తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ రాజరాజేశ్వర కళ్యాణమండపంలో

# రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ ఆధ్వర్యంలో యువ సమ్మేళనం

ఇల్లంతకుంట జూలై 16(జనంసాక్షి ) ఆదివారం నిర్వహించిన యువ సమ్మేళనలో సమితి అధ్యక్షులు రేగుల కార్తీక్ మాట్లాడుతూ దేశం మనకేమిచ్చింది అని కాకుండా దేశానికి మనమే వచ్చినామని ఆలోచించి దేశభక్తి, ధర్మ మార్గంలో నడవాలని యువతే భవిష్యత్ తరానికి పట్టుకొమ్మలని అందరిని కలుపుకొని దేశం కోసం హిందూ ఐక్యత తో ఆర్ఎస్ఎస్ ముందుకు సాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వక్తగా విభాగ్ బౌద్ధిక్ ప్రముఖ్ శ్రీ సామల కిరణ్ మాట్లాడుతూ స్వాతంత్రం ఉద్యమంలో అందరూ దేశం కోసం ప్రతిక్షణం ఆలోచిస్తూ తపనపడేవారని, పోరాటం, అందరి సమైక్య ఆలోచన, జీవితాలను సమర్పిస్తేనే మనకిప్పుడు స్వతంత్రం వచ్చిందని అందుకే వారిని 80 సంవత్సరాల నుంచి గుర్తు పెట్టుకుంటున్నామని మనం కూడా మన దేశం కోసం, సమాజం కోసం మంచిపని ధర్మ మార్గంలో చేస్తే చిరకాలం గుర్తుంటుంది అన్నారు దానితో మన బాధ్యత, గౌరవం, విలువలు అనేవి సమాజానికి ఒక దారి చూపిస్తాయని తెలియజేశారు. ఇప్పటి సమాజంలో యువత 60 శాతం పైగా ఉందని అలాంటి వారు ఎంత మంచి పని చేసిన ముందు



తరాలకు గుర్తుంటుందని, సమాజంలో జరిగే తప్పులని నిలదీస్తూ ప్రశ్నించాలని, మంచి పని విషయంలో ఉద్యమించాలని అన్నారు. యువత మత్తు, మాదకద్రవ్యాలు, మొబైల్ గేమ్స్, ఇన్స్టాగ్రామ్ వంటి వాటికి బానిసత్వం కాకుండా వాటిని వదిలేసి సమాజం, వ్యక్తిత్వం, గౌరవం , శారీరక శ్రమ, దేశభక్తి, దైవభక్తి కోసం బ్రతకాలని, జీవిత లక్ష్యాలను చేరుకునే క్రమంలో కుటుంబ గౌరవ విలువలను బాధ్యతగా నిర్వహిస్తూ సమాజంలో పౌర విధులను కూడా ఆచరించాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పర్యావరణ ప్రముఖ్ బత్తిని అంజన్న, ఖండ కార్యవాహ తాటిపల్లి మహేష్ , సహ కార్యవాహ కాసుపాక కిషన్, బౌద్ధిక్ ప్రముఖ్ నాగసముద్రాల బాలకృష్ణ, శారీరక ప్రముఖ్ కాంకటి శ్రీకాంత్, ప్రచార ప్రముఖ్ చల్ల సాగర్ రెడ్డి, విహెచ్పి మండల అధ్యక్షులు ఏగుర్ల శ్రీనివాస్, సర్పంచ్ మామిడి రాజు వార్డ్ మెంబర్స్ ర్యాకం సుమన్, ఎర్రోజు రవితేజ, బిజెపి మండల అధ్యక్షులు భూమల్ల అనిల్ కుమార్, అరుణ్, వినోద్ సంతోష్, అనిల్, నిఖిల్, చరణ్, రంజిత్ 100 మంది యువత, స్వయం సేవకులు పాల్గొన్నారు.

## దళిత, గిరిజన, ఆదివాసీల హక్కుల కోసం ‘చాయ్ పే చర్చ’

**రామగిరి జనం సాక్షి 16 :**


కాంగ్రెస్ పార్టీ దళిత, గిరిజన, ఆదివాసీ ప్రజలను మోసం చేస్తున్న తీరుకు నిరసనగా ఈ నెల 26న చేవెల్లలోని ఎస్వీఆర్ గ్రౌండ్‌లో నిర్వహించనున్న ‘చాయ్ పే చర్చ’ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మాదిగ శక్తి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు కల్లపల్లి రవి, జిల్లా ఉపాధ్యక్షులు మడిపెల్లి మొగిలి పిలుపునిచ్చారు.జిల్లాలోని అన్ని సంఘాల నాయకులు, దళిత, గిరిజన, ఆదివాసీ వర్గాల ప్రతినిధులు కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. దళిత, గిరిజన, ఆదివాసీ ప్రజల సంక్షేమం కోసం ‘అంబేద్కర్ అభయహస్తం’ పథకాన్ని సాధించేందుకు ఐక్యంగా ఉద్యమించాలని ఆయన పిలుపునిచ్చారు.

## రామన్నపల్లి గ్రామంలో ఉచిత వైద్య శిబిరం.,

**జమ్మికుంట, ఆగస్టు 16 (జనం సాక్షి):**


వైద్య చికిత్స కోసం ఆస్పత్రులకు వెళ్లలేక ఇబ్బందులు పడుతున్న సామాన్య ప్రజలకు ఉచిత వైద్య శిబిరాలు ఎంతగానో ఉపయోగపడతాయని జమ్మికుంట మండలం మూడో వార్డు కౌన్సిలర్ కొలకాని రాజుకుమారి?రాజు అన్నారు.ఆదివారం బాలవికాస స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో రామన్నపల్లి గ్రామంలోని భూలక్ష్మి గద్దె ఆవరణలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. హనుమకొండ శ్రీ లక్ష్మీనరసింహ, లుమినస్ హాస్పిటల్ వారి సౌజన్యంతో ఈ వైద్య శిబిరాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో గైనకాలజిస్టులు డాక్టర్ శ్రీనిజ, డాక్టర్ సంకీర్తన మాట్లాడుతూ ప్రతి ఆరు నెలలకు ఒకసారి తప్పనిసరిగా వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ప్రస్తుత సీజన్‌లో వచ్చే వివిధ రకాల వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, వ్యక్తిగత పరిశుభ్రతను పాటించాలని కోరారు.అలాగే పేద, సామాన్య ప్రజలకు ఉపయోగపడే విధంగా బాలవికాస సంస్థ ఆధ్వర్యంలో భవిష్యత్తులో కూడా మరిన్ని ఉచిత వైద్య శిబిరాలను నిర్వహించాలని కౌన్సిలర్ కొలకానిరాజుకుమారి?రాజు కోరారు.ఈ కార్యక్రమంలో బాలవికాస సెంటర్ మేనేజర్ పబ్బు సులోచన,కోఆర్డినేటర్లు సుమలత,స్వాతి,ఆసియా హాస్పిటల్స్ పీఆర్వోలు సంపత్ రెడ్డి, భిక్షపతి, రాజేష్, సిబ్బంది భారతి, కృష్ణవేణి, గ్రామస్తులు బోనగిరి ప్రణీత్, పర్వత సుమన్, తురాయి తిరుపతి తదితరులతో పాటు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే గుజ్జుల రామకృష్ణారెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించిన అభిమానులు కార్యకర్తలు

## - ప్రభుత్వ ఆస్పత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్ పంపిణీ

**పెద్దపల్లి,ఆగస్టు 16(జనంసాక్షి) :**
పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే గుజ్జుల రామకృష్ణారెడ్డి 67వ జన్మదిన వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లె సదానందం ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమాల్లో పార్టీ నాయకులు, కార్యకర్తలు, గుజ్జుల అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా గుజ్జుల నివాసం నుంచి సుమారు 500 బైక్‌లతో భారీ ర్యాలీ నిర్వహించారు. పట్టణంలోని బస్టాండ్ నుంచి జెండా వరకు ర్యాలీ కొనసాగింది. అనంతరం కేక్ కట్ చేసి గుజ్జుల రామకృష్ణారెడ్డి జన్మదిన వేడుకలు నిర్వహించారు.రోగులకు పండ్లు, బ్రెడ్ పంపిణీ పెద్దపల్లి ప్రభుత్వ ఆస్పత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్ పంపిణీ చేశారు. ప్రజాసేవే లక్ష్యంగా, ప్రజల సంక్షేమమే ధ్యేయంగా గుజ్జుల రామకృష్ణారెడ్డి మరింతకాలం సేవలందించాలని ఈ సందర్భంగా నాయకులు ఆకాంక్షించారు.పెద్దపల్లి నియోజకవర్గ అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారం, బలహీన వర్గాల హక్కుల కోసం గుజ్జుల రామకృష్ణారెడ్డి చేసిన సేవలను నాయకులు కొనియాడారు.ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు,గుజ్జుల అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# మట్టి రోడ్డు తొలగించిన కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకోవాలి

## బస్సులు నడిచేలా తాత్కాలిక రహదారిని వెంటనే పునరుద్ధరించాలి:ఉప సర్పంచ్ కమలాకర్ రెడ్డి డిమాండ్



**గంభీరావుపేట, ఆగస్టు 16, జనంసాక్షి:** రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలంలో మానేరు వాగుపై గంభీరావుపేట?లింగన్నపేట గ్రామాల మధ్య నిర్మిస్తున్న బ్రిడ్జి పనుల నేపథ్యంలో తాత్కాలికంగా ఏర్పాటు చేసిన మట్టి రోడ్డును తొలగించిన కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకోవాలని ఉప సర్పంచ్ కమలాకర్ రెడ్డి డిమాండ్ చేశారు.
ఇటీవల కురిసిన వర్షాల కారణంగా బ్రిడ్జి నిర్మాణ పనులకు ఆటంకం కలుగుతుందనే కారణంతో తాత్కాలిక రహదారిపై గుంతలు తీసి రాకపోకలను నిలిపివేశారని ఆయన ఆరోపించారు. మట్టి రోడ్డును వెంటనే పునరుద్ధరించి రవాణా సౌకర్యాన్ని కల్పించాలని గ్రామస్తులు, రైతులు, వాహనదారులు కోరుతున్నా సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని అన్నారు.బ్రిడ్జి నిర్మాణ పనులు గత నాలుగేళ్లుగా నత్తనడకన సాగుతున్నాయని కమలాకర్ రెడ్డి పేర్కొన్నారు. ఎండాకాలంలో పనులను వేగంగా పూర్తి చేయకుండా వర్షాకాలంలో పనులు చేపట్టడం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు.గతేడాది వాగు ఉధృతికి తాత్కాలిక రోడ్డు కొట్టుకుపోవడంతో సుమారు రెండు నెలల పాటు రాకపోకలు నిలిచిపోయిన విషయాన్ని ఆయన గుర్తుచేశారు. ప్రస్తుతం కూడా రహదారి లేకపోవడంతో మండలంలోని కళాశాలలు, ఇతర విద్యాసంస్థలకు వెళ్లే విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు.రవాణా నిలిచిపోవడంతో రైతులు తమ వ్యవసాయ ఉత్పత్తులను తరలించేందుకు, చిరు వ్యాపారులు వ్యాపార కార్య కలాపాలు కొనసాగించేందుకు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని బ్రిడ్జి పనులు పూర్తయ్యే వరకు బస్సులు, ఇతర వాహనాల రాకపోకలకు అనువుగా తాత్కాలిక మట్టి రోడ్డును వెంటనే ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.అధికారులు తక్షణమే స్పందించి కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకోవడంతో పాటు తాత్కాలిక రహదారిని పునరుద్ధరించి ప్రజల రవాణా సమస్యను పరిష్కరించాలని ఉప సర్పంచ్ కమలాకర్ రెడ్డి కోరారు.



# పోలీస్ శాఖలో విశేష సేవలందించిన పోలీస్ ఎస్సై జ్యోతి

**ముస్తాబాద్ ఆగస్టు 15( జనంసాక్షి)**
పోలీస్ శాఖలో విధి నిర్వహణలో విశేషమైన సేవలు అందించినందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ప్రతిష్టాత్మకమైన పోలీస్ సేవా పతకాలకు ఎంపికైన ముస్తాబాద్ ఎస్సై జి జ్యోతి స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ గరిమ అగర్వాల్, జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే ఐపీఎస్ పతకాలను అందజేసి అభినందించారు.విధి నిర్వహణలో అంకితభావంతో, కష్టపడి పనిచేసే పోలీస్ అధికారులు, సిబ్బందికి వారి సేవలకు తగిన గుర్తింపు లభిస్తుందని,పోలీస్ శాఖలో విశేష సేవలు అందించి ప్రతిష్టాత్మకమైన పోలీస్ సేవా పతకాలకు ఎంపికైన అధికారులను ప్రభుత్వ విప్ అది శ్రీనివాస్ అభినందించారు.



# ఆదివరహస్వామిని దర్శించుకున్న మంథని మున్సిపల్ చైర్మన్ దంపతులు

**కమాన్ పూర్, ఆగస్టు 16, ( జనంసాక్షి) :**
పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ మండల కేంద్రంలోని స్వయంభు శ్రీ ఆదివరాహస్వామిని ఆదివారం మంథని మున్సిపల్ చైర్మన్ ఓడ్నాల శ్రీనివాస్ దంపతులు దర్శించుకున్నారు. ఆలయ కమిటీ చైర్మన్ ముస్త్యాల దామోదర్ దగ్గరుండి వారికి దర్శనం చేయించారు. ఆలయ అర్చకులు రామానుజాచార్యులు వేదమంత్రోత్సవాల మధ్య ప్రత్యేక పూజలు చేసి ఆశీర్వచనం అందజేశారు. అనంతరం మున్సిపల్ చైర్మన్ ఓడ్నాల శ్రీనివాస్ దంపతులను ఆలయ కమిటీ చైర్మన్ ముస్త్యాల దామోదర్ స్వామి వారి చిత్రపటాన్ని అందజేసి శాల్వతో ఘనంగా సన్మానించారు.

# హుజురాబాద్ వాసికి బెస్ట్ ఎంప్లాయ్ అవార్డు



**హుజురాబాద్, ఆగస్టు15 (జనం సాక్షి ):**
హుజురాబాద్ పట్టణానికి చెందిన మాటూరి రాజేష్‌కు ఉత్తమ ఉద్యోగి (బెస్ట్ ఎంప్లాయ్) అవార్డు లభించింది. శనివారం జరిగిన కార్యక్రమంలో పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి ధనసరి సీతక్క చేతుల మీదుగా ఆయన అవార్డును అందుకున్నారు.ప్రస్తుతం రాజేష్ ములుగు జిల్లాలోని డిస్ట్రిక్ట్ కోఆపరేటివ్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్నారు. విధి నిర్వహణలో అంకితభావం, క్రమశిక్షణ, సమయపాలనతో పాటు ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తున్నందుకు ఆయనను ఉత్తమ ఉద్యోగిగా ఎంపిక చేసినట్లు అధికారులు తెలిపారు.రాజేష్ గతంలోనూ మూడు పర్యాయాలు బెస్ట్ ఎంప్లాయ్ అవార్డులు అందుకున్నారు. వరుసగా ఉత్తమ ఉద్యోగి పురస్కారాలు అందుకుంటూ హుజురాబాద్ ప్రాంతానికి మంచి పేరు తీసుకువస్తున్న రాజేష్‌ను పలువురు అభినందించారు. ఈ సందర్భంగా సీనియర్, జూనియర్ హాకీ క్రీడాకారులు హర్షం వ్యక్తం చేసి, భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పురస్కారాలు అందుకోవాలని ఆకాంక్షించారు.

# నాలుగు రోజుల పసికందుకు రక్తదానం చేసిన పాత్రికేయుడు



**రాయికల్ ఆగస్టు16 జనం సాక్షి :**
అత్యవసర పరిస్థితుల్లో నాలుగు రోజుల పసికందుకు రక్తదానం చేసి మానవత్వాన్ని చాటుకున్నారు రాయికల్ పట్టణానికి చెందిన పాత్రికేయుడు నాగమల్ల శ్రీకర్. జగిత్యాల పట్టణానికి చెందిన శివకుమార్ దంపతులకు ఇటీవల కవల పిల్లలు జన్మించారు. వీరిలో నాలుగు రోజుల పసికందుకు అత్యవసరంగా ఏబీ పాజిటివ్ రక్తం అవసరం ఏర్పడింది. విషయం తెలుసుకున్న నాగమల్ల శ్రీకర్ వెంటనే స్పందించి రక్తదానం చేశారు. అత్యవసర సమయంలో స్పందించి పసికందు ప్రాణాలు కాపాడేందుకు తన వంతు సహాయం అందించిన శ్రీకర్‌ను పట్టణ ప్రజలు, పాత్రికేయులు అభినందించారు. ఆపదలో ఉన్న వారికి రక్తదానం చేయడం ద్వారా మానవత్వాన్ని చాటాలని ఈ సందర్భంగా పలువురు పేర్కొన్నారు.

# ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షులుగా దోసల చంద్రం..

## జాతీయ మాలల ఐక్యవేదిక ఆధ్వర్యంలో నియామక పత్రం అందజేత..




**గంభీరావుపేట ఆగస్టు 16, జనంసాక్షి:**
జాతీయ మాలల ఐక్యవేదిక ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షులుగా రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రానికి చెందిన దోసల చంద్రం నియమితులయ్యారు. హైదరాబాద్‌లోని జాతీయ మాలల ఐక్యవేదిక రాష్ట్ర కార్యాలయంలో రాష్ట్ర అధ్యక్షులు కరణం కిషన్ చేతుల మీదుగా దోసల చంద్రం నియామక పత్రాన్ని అందుకున్నారు.
ఈ సందర్భంగా రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆవుల సుధీర్, మన్నె శ్రీరంగ, బిట్ల శివ, శ్రీనివాస్ కుమార్‌లకు దోసల చంద్రం ఉద్యమాభివందనాలు తెలిపారు. తనపై నమ్మకంతో ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్ష బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.
ఈ కార్యక్రమానికి రాజన్న సిరిసిల్ల జిల్లా నుంచి జాతీయ మాలల ఐక్యవేదిక నాయకులు గోట్టే అంజయ్య, దోసల ఉపేంద్ర, గాదం శంకర్, టేకుమల్ల రాజనర్స్, మండల అధ్యక్షులు లక్కం బాబు, ఏడబోయిన శ్యామ్ సుందర్, గాదం శ్రీనివాస్ తదితరులు హైదరాబాద్‌లోని రాష్ట్ర కార్యాలయానికి చేరుకుని దోసల చంద్రంను అభినందించారు.
జాతీయ మాలల ఐక్యవేదిక బలోపేతానికి, మాలల హక్కుల సాధనకు సమష్టిగా కృషి చేస్తామని నాయకులు తెలిపారు.

# కళ్యాణమండపంలో రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ ఆధ్వర్యంలో యువ సమ్మేళనం



ఇల్లంతకుంట జూలై 16(జనంసాక్షి )
ఆదివారం నిర్వహించిన యువ సమ్మేళనలో సమితి అధ్యక్షులు రేగుల కార్తీక్ మాట్లాడుతూ దేశం మనకేమిచ్చింది అని కాకుండా దేశానికి మనమే వచ్చినామని ఆలోచించి దేశభక్తి, ధర్మ మార్గంలో నడవాలని యువతే భవిష్యత్ తరానికి పట్టుకొమ్మలని అందరిని కలుపుకొని దేశం కోసం హిందూ ఐక్యత తో ఆర్ఎస్ఎస్ ముందుకు సాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వక్తగా విభాగ్ బౌద్ధిక్ ప్రముఖ్ శ్రీ సామల కిరణ్ మాట్లాడుతూ స్వాతంత్రం ఉద్యమంలో అందరూ దేశం కోసం ప్రతిక్షణం ఆలోచిస్తూ తపనపడేవారని, పోరాటం, అందరి సమైక్య ఆలోచన, జీవితాలను సమర్పిస్తేనే మనకిప్పుడు స్వతంత్రం వచ్చిందని అందుకే వారిని 80 సంవత్సరాల నుంచి గుర్తు పెట్టుకుంటున్నామని మనం కూడా మన దేశం కోసం, సమాజం కోసం మంచిపని ధర్మ మార్గంలో చేస్తే చిరకాలం గుర్తుంటుంది అన్నారు దానితో మన బాధ్యత, గౌరవం, విలువలు అనేవి సమాజానికి ఒక దారి చూపిస్తాయనితెలియజేశారు. ఇప్పటి సమాజంలో యువత 60 శాతం పైగా ఉందని అలాంటి వారు ఎంత మంచి పని చేసిన ముందు తరాలకు గుర్తుంటుందని, సమాజంలో జరిగే తప్పులని నిలదీస్తూ ప్రశ్నించాలని, మంచి పని విషయంలో ఉద్యమించాలని అన్నారు. యువత మత్తు, మాదకద్రవ్యాలు, మొబైల్ గేమ్స్, ఇన్స్టాగ్రామ్ వంటి వాటికి బానిసత్వం కాకుండా వాటిని వదిలేసి సమాజం, వ్యక్తిత్వం, గౌరవం , శారీరక శ్రమ, దేశభక్తి, దైవభక్తి కోసం బ్రతకాలని, జీవిత లక్ష్యాలను చేరుకునే క్రమంలో కుటుంబ గౌరవ విలువలను బాధ్యతగా నిర్వహిస్తూ సమాజంలో పౌర విధులను కూడా ఆచరించాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పర్యావరణ ప్రముఖ్ బత్తిని అంజన్న, ఖండ కార్యవాహ తాటిపల్లి మహేష్ , సహా కార్యవాహ కాసుపాక కిషన్, బౌద్ధిక్ ప్రముఖ్ నాగసముద్రాల బాలకృష్ణ, శారీరక ప్రముఖ్ కాంకటి శ్రీకాంత్, ప్రచార ప్రముఖ్ చల్ల సాగర్ రెడ్డి, విహెచ్పి మండల అధ్యక్షులు ఏగుర్ల శ్రీనివాస్, సర్పంచ్ మామిడి రాజు వార్డ్ మెంబర్స్ ర్యాకం సుమన్, ఎర్రోజు రవితేజ, బిజెపి మండల అధ్యక్షులు భూమల్ల అనిల్ కుమార్, అరుణ్, వినోద్ సంతోష్, అనిల్, నిఖిల్, చరణ్, రంజిత్ 100 మంది యువత, స్వయం సేవకులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల హక్కులను కాలరాస్తే సహించేది లేదు

○ఐజేయూ జాతీయ కార్యవర్గ సభ్యులు నగునూరి శేఖర్ ఘాటు హెచ్చరిక ○అంబేడ్కర్ చౌరస్తాలో భగ్గుమన్న అక్షర యోధులు ○హోరెత్తిన రిలే నిరాహార దీక్షలు ○స్వామిరెడ్డి పెట్టిన అక్రమ కేసును మంత్రులు వెంటనే ఉపసంహరింపజేయాలి ○20 ఏళ్ల పోరాట ఫలితాన్ని లాక్కోవాలని చూస్తే ఉద్యమం ఉధృతం ○సమస్య తేలేవరకు అధికార కాంగ్రెస్ పార్టీ వార్తల సంపూర్ణ బహిష్కరణ ○ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శి కాయిత రాములు కామని రవీందర్



**హుజురాబాద్, ఆగసు 16 (జనంసాక్షి ):** జర్నలిస్టుల రెండు దశాబ్దాల సుదీర్ఘ పోరాటాలతో దక్కించుకున్న ఇళ్ల స్థలాల జోలికొస్తే తీవ్ర పరిణామాలు ఉంటాయని, అక్రమ కుట్రలను సహించే ప్రసక్తే లేదని ఐజేయూ జాతీయ కార్యవర్గ సభ్యుడు నగునూరి శేఖర్ తీవ్రస్థాయిలో హెచ్చరించారు. గూడూరు స్వామిరెడ్డి పెట్టిన వివాదాస్పద కేసుపై రాష్ట్ర మంత్రులు, ప్రభుత్వం తక్షణమే స్పందించి, ఆయనతో మాట్లాడి కేసును బేషరతుగా ఉపసంహరింపజేయాలని ఆయన అల్టిమేటం జారీ చేశారు. టీయు డబ్ల్యూజే (ఐజేయూ) హుజురాబాద్ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో స్థానిక అంబేడ్కర్ చౌరస్తా వేదికగా జర్నలిస్టులు చేపట్టిన నిరవధిక రిలే నిరాహార దీక్షలు ఆదివారం ప్రారంభమయ్యాయి. ఈ దీక్షా శిబిరానికి టీయూ డబ్ల్యూజే జిల్లా అధ్యక్షుడు గాండ్ల శ్రీనివాస్‌తో కలిసి ముఖ్య అతిథిగా హాజరైన నగునూరి శేఖర్ దీక్షాపరులకు సంఘీభావం ప్రకటించి మాట్లాడారు. నిత్యం ప్రజా సమస్యలపై గళమెత్తే జర్నలిస్టులు తమ సొంతింటి కలను నెరవేర్చుకోవడానికి దాదాపు 20 ఏళ్లుగా అలుపెరగని ఉద్యమాలు చేశారని గుర్తుచేశారు. ఎన్నో ఆందోళనల ఫలితంగా ప్రభుత్వం నుంచి చట్టబద్ధంగా ఇళ్ల స్థలాలను సాధించుకుంటే, స్వార్థ ప్రయోజనాల కోసం కాంగ్రెస్ నాయకుడు గూడూరు స్వామిరెడ్డి కక్షపూరితంగా అడ్డుపడుతూ న్యాయపరమైన చిక్కులు సృష్టించడం దుర్మార్గమని మండిపడ్డారు. శ్రమజీవులైన మీడియా ప్రతినిధులను మానసిక క్షోభకు గురిచేస్తున్న ఇలాంటి వ్యక్తి వైఖరిని ప్రజాస్వామ్యవాదులంతా ఖండించాలని పిలుపునిచ్చారు. ప్రజాప్రతినిధులు, బాధ్యతాయుతమైన మంత్రులు తక్షణమే రంగంలోకి దిగి మధ్యవర్తిత్వం వహించి, ఈ అక్రమ కేసును ఎత్తివేయించేలా గట్టి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో జర్నలిస్టుల ఆగ్రహ జ్వాలలు రాష్ట్రవ్యాప్త ఉద్యమంగా మారుతాయని హెచ్చరించారు.

**అధికార కాంగ్రెస్ పార్టీ వైఖరిపై తీవ్ర నిరసన...**

**వార్తల బహిష్కరణ..**

ఇళ్ల స్థలాల వివాదంపై అధికార కాంగ్రెస్ పార్టీ నాయకత్వం ద్వంద్వ ప్రమాణాలు పాటిస్తోందని, సమస్యను పరిష్కరించడంలో పూర్తిగా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని హుజురాబాద్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు కాయిత రాములు, ప్రధాన కార్యదర్శి కామిని రవీందర్ లు ధ్వజమెత్తారు. జర్నలిస్టుల న్యాయమైన డిమాండ్లపై కాంగ్రెస్ అధిష్ఠానం తన స్పష్టమైన వైఖరిని తేల్చి చెప్పే వరకు, ఇళ్ల స్థలాల సమస్య కొలిక్కి వచ్చేంతవరకు హుజురాబాద్ ప్రాంతంలో కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన అన్ని రకాల వార్తలు, ప్రెస్ మీట్లు, అధికారిక కార్యక్రమాలను సంపూర్ణంగా బహిష్కరిస్తున్నట్లు వారు తీవ్ర స్వరంతో ప్రకటించారు. ఈ నిరసన కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ ప్రతినిధులు, జర్నలిస్టులు నంబి భరణి కుమార్, కేదాసి శ్రీధర్, నిమ్మటూరి సాయికృష్ణ, సమ్మెట సతీష్, బొడ్డు శ్రీనివాస్, మచ్చిక చందు, టేకుల సాగర్, పోతరాజు సంపత్, బండి సాయికృష్ణ, నాగవెల్లి రాజు, బొడ్డు శ్రీనివాస్, భారత రజనీకాంత్ లు దీక్షలో కూర్చున్నారు. ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే రాష్ట్ర ఉపాధ్యక్షులు బుర్ర సంపత్ గౌడ్,మాజీ ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ బండ శ్రీనివాస్ సామాజికవేత్త సబ్బానీ వెంకట్,బీసీ జేఏసీ నాయకులు చందుపట్ల జనార్ధన్,వెంకటేష్, దేవసాని ప్రియదర్శిని,జేఏసీ నాయకులు వేల్పుల రత్నం, అంబేద్కర్ యువజన సంఘం నాయకులు మాడుగుల ఓదెలు, ముదిరాజ్ సంఘం నాయకులు కొలిపాక సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా "జర్నలిస్టుల ఐక్యత వర్ధిల్లాలి.. స్వామిరెడ్డి వైఖరి నశించాలి" అంటూ నినదిస్తూ అంబేద్కర్ చౌరస్తా పరిసరాలను హోరెత్తించారు. కళాకారుల ఆటపాట పలువురుని ఆకట్టుకున్నాయి.



## బోర్ మోటారు కు నిధులు మంజూరు చేసిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

రుద్రంగి ఆగస్టు 16 (జనం సాక్షి)

రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి మండల కేంద్రంలోని గడ్డం గంగపుత్ర సంఘ సభ్యులు తమ సంఘానికి బోర్ మోటార్ మంజూరు చేయాలని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌ను కోరారు. సంఘ సభ్యుల విజ్ఞప్తికి వెంటనే స్పందించిన ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ నూతన బోర్ మోటార్‌ను మంజూరు చేశారు. మంజూరుకు సంబంధించిన ప్రొసీడింగ్ కాపీని ఆదివారం స్థానిక సర్పంచ్ గండి నారాయణ,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎర్రం గంగానర్సయ్య, గంగపుత్ర సంఘ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ గండి నారాయణ మాట్లాడుతూ కుల సంఘాల అభివృద్ధికి ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ప్రత్యేక చొరవ చూపుతూ నిధులు మంజూరు చేస్తున్నారని,కుల సంఘాల బలోపేతానికి కృషి చేస్తున్నారని అన్నారు. గడ్డం గంగపుత్ర సంఘానికి బోర్ మోటార్ అవసరమని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లిన వెంటనే మంజూరు చేయడం పట్ల సంఘ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌కు గంగపుత్ర సంఘ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మాడిశెట్టి అభిలాష్,మాజీ జడ్పిటిసి గట్ల మీనయ్య, ఆలయ చైర్మన్ సామ మోహన్ రెడ్డి,వార్డు మెంబర్ అంబటి శ్రీనివాస్,శీలం మీనయ్య,ఎస్సీ సెల్ అధ్యక్షుడు దయ్యాల శ్రీనివాస్,గడ్డం శ్రీనివాస్,తర్రె లింగం,తర్రె మనోహర్,కొమిరె శంకర్,పల్లి గంగాధర్,దేశవేణి భూమేష్,పుదరి ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## భాధిత కుటుంబాన్ని పరామర్శించిన ఎల్లన్న

ఇల్లంతకుంట జూలై 16(జనంసాక్షి )

ఇల్లంతకుంట మండలం సిరికొండ గ్రామానికి చెందిన తడసిన ముత్తయ్య గుండెనొప్పితో మరణించగా పయ్యావుల ఎల్లన్న ఆపద్బాంధవుడుల అపన్న హస్తం అందించి యాబై కిలోల బియ్యంతో పాటు ఐదు వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది. ఈ సేవా సహాయ కార్యక్రమంలో వార్డు సభ్యులు శ్రీనివాస్, బాలకిషన్, బాలమల్లు, సంతోష్, రాజు,శ్రీధర్,శ్రీనివాస్ పర్శరాములు, తదితరులు గ్రామ ప్రజలు పాలొగొన్నారు..



## హైనా దాడిలో లేగదూడ మృతి..



**చిగురుమామిడి ఆగస్టు 16 (జనంసాక్షి):** మండలంలోని సుందరగిరి గ్రామానికి చెందిన ఎనగందుల రాజయ్య లేగ దూడపై ఆదివారం తెల్లవారుజామున హైనా దాడి చేసి హతమార్చినట్లు బాధితుడు రాజయ్య తెలిపారు. వ్యవసాయ క్షేత్రం వద్ద షెడ్డులో ఉన్న లేగదుడపై రైతు వెళ్లేసరికి హైనా దాడి చేసి పరార్ అవుతున్నట్లు చెప్పారు. వెంటనే ఫారెస్ట్ అధికారులకు సమాచారం అందించగా ఫారెస్ట్ అధికారి ఘటన స్థలానికి వివరాలు సేకరించారు. దాదాపు 15వేల రూపాయల విలువచేసే లేగ దూడ మృతి చెందిందని, తాను తీవ్రంగా నష్టపోయానని రాజు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం తరపున బాధిత రైతును ఆదుకోవాలని తోటి రైతులు అధికారులను కోరుతున్నారు.

## బోధన్ రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం




**బోధన్, ఆగస్టు 16 ( జనంసాక్షి ) :** రోటరీ క్లబ్ బోధన్ ఆధ్వర్యంలో శనివారం క్లబ్ సభ్యులు ప్రభుత్వ ఆసుపత్రిలో రక్తదానం శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. "రక్తదానం చేయండి ? ప్రాణాలను కాపాడండి" అనే సందేశంతో నిర్వహించిన ఈ కార్యక్రమం ద్వారా సమాజానికి సేవ చేయడం ఎంతో గర్వకారణమని పలువురు ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు శ్రీనివాస్ రాజు, కార్యదర్శి అల్లే రమేష్, కళ్యాణ్, కిషన్, సురేష్, విగ్నేశ్వర్, వినయ్, జావిద్ మరియు క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

## టిఎమ్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సైనికులు, రైతులకు ఘనసన్మానం



**బోధన్, ఆగస్టు 16 ( జనంసాక్షి ) :** బోధన్ మండలం పెగడాపల్లి గ్రామంలో శనివారం టిఎమ్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ కార్యాలయంలో సైనికులకు వందనం రైతులకు నీరాజనం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ముగ్గురు సైనికులను, ముగ్గురు రైతులను ఘనంగా సన్మానించారు. సైనికులు బడూరి నర్సారెడ్డి, ఆరి రామకృష్ణ, సార్గం సంజీవరెడ్డి, రైతులు మంద నర్సింలు, కామిరెడ్డి వెంకటస్వామి రెడ్డి, ఎస్ కే బాబు మియా లను టిఎంఆర్ ఫౌండేషన్ ఫౌండర్ తాటి వీరేశం, గ్రామ సర్పంచ్ మద్ది రచన సుదర్శన్, ఉప సర్పంచ్ షబ్బీర్ అలీ, గ్రామస్తులు మంద నాగరాజు, గ్రామ పెద్దలు శ్రీఘనంగా సన్మానించారు.

## రేపాకకు నూతన బస్సు సర్వీస్ ప్రారంభం



**ఇల్లంతకుంట, జూలై 16 (జనంసాక్షి):** ఇల్లంతకుంట మండలం రేపాక గ్రామానికి నూతన బస్సు సర్వీస్ ప్రారంభమైంది. కరీంనగర్ డిపో నుంచి కరీంనగర్– బెజ్జంకి?–రేపాక మీదుగా ఇల్లంతకుంట వరకు నడిచే ఈ బస్సు సర్వీస్‌ను రేపాక రామాలయం వద్ద సర్పంచ్ కాత మల్లేశం, గ్రామస్తులు ఘనంగా జెండా ఊపి ప్రారంభించారు. గ్రామానికి నూతన బస్సు సర్వీస్ అందుబాటులోకి రావడంతో ప్రజల రవాణా సమస్యలు కొంతవరకు తీరనున్నాయని గ్రామస్తులు తెలిపారు. ఈ సౌకర్యం కల్పించేందుకు సహకరించిన మంత్రి పొన్నం ప్రభాకర్‌కు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. నూతన బస్సు సర్వీస్‌తో విద్యార్థులు, ఉద్యోగులు, ప్రయాణికులకు రవాణా సౌకర్యం మెరుగుపడుతుందని గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. బస్సు సర్వీస్‌ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.